తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్

మంగళవారం 23 ఏప్రిల్ 2024 | పేజీలు : 08

Follow :





## బిడ్డ బెయిల్ కోసం కేసీఆర్ పార్టీని మోడీ వద్ద తాకట్టు



### బీజేపీకి ఐదు సీట్లు గెలిపించేందుకు "గులాబీ" డమ్మీ అభ్యర్థులు

- దేవుడి పేర రాజకీయ చేసే వారిని పొలిమేర వరకు తరిమికొట్టాలి
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన కామెంట్స్
- నామినేషన్ దాఖలు చేసిన పట్నం సునీతామహేందర్ రెడ్డి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 22 (జనంసాక్షి) :**

బిడ్డ బెయిల్ కోసం కేసీఆర్ పార్టీని మోడీ దగ్గర తాకట్టు పెట్టారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంచలన కామెంట్ చేశారు. తెలంగాణలో ఐదు బీజేపీ సీట్లు గెలిపించేందుకు కేసీఆర్ డమ్మీ అభ్యర్థులను రంగంలోకి దింపారని ఆరోపించారు. సోమవారం సాయంత్రం శామీర్ పేట మండలంలోని అంతాయిపల్లిలో మల్కాజిగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీతా మహేందర్ రెడ్డి ఎన్నికల "జన జాతర " సభలో సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బీజేపీతో చీకటి ఒప్పందం చేసున్నారని, రాష్ట్రంలో ఐదు ఎంపి స్థానాల్లో బీజేపీని గెలిపిస్తానని మోడితో కేసీఆర్ ఒప్పందం కుదుర్చుకున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ బలంగా ఉన్న చోట బీజేపీకి బీఆర్ఎస్ మద్దతు ఇస్తుందన్నారు. ఇన్నాళ్లు తనను గుండెల్లో పెట్టుకున్న హుజూరాబాద్ ప్రజలు, ఇప్పుడు ఈటల రాజేందర్ ను ఎందుకు ఓడించారో చెప్పాలని డిమాండ్ చేశారు. కేసీఆర్, కేటీఆర్ అవినీతిపై విచారణ జరుపాలని హెూంమంత్రి అమిత్ షాను ఎందుకు కోరలేదని ప్రశ్నించారు. కేటీఆర్ అవినీతి, ఫోన్ ల ట్యాపింగ్ గురించి రాజేందర్ ఎందుకు మాట్లాడటం లేదన్నారు. మోడీ ఇచ్చిన హామీల పై బహిరంగ చర్చకు సిద్ధమా..? అని నీవు సిద్ధమైతే.. మైనంపల్లిని పంపిస్తానని, రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. కేసీఆర్, మోదీ దొంగలేనని, బీఆర్ఎస్ కు ఓటేసిన వేసినట్టేనన్నారు. తోడు బీజేపీకి కేసీఆర్ కుట్రలతో కొడంగల్ లో ఓడిస్తే.. 2019 ఎన్నికల్లో మల్కాజిగిరి ప్రజలు తనను కడుపులో పెట్టుకొని మిగితా 2లో

*మల్కాజిగిరి నియోజకవర్గ ప్రజలు తనను ఆశీర్వదించి ఢిల్లీకి పంపిచారని, ఆనాడు ఎన్నో సమస్యలపై పోరాటం చేసినట్లు గుర్తు చేశారు. అభివృద్ధి విషయంలో గత బీఆర్ఎస్ సర్కార్ సహకరించలేదన్నారు. ఇప్పుడు మన ప్రభుత్వం వచ్చింది. అభివృద్ధి చేసుకుందామన్నారు. ఈ పార్లమెంట్ పరిధిలో కాంగ్రెస్ తరపున ఎన్నికైన ఎమ్మెల్యేలు లేరని, ఇక్కడి ప్రజల తరపున ప్రభుత్వాన్ని ఏదైనా అడిగేందుకు ప్రజాప్రతినిధి లేనందున అభివృద్ధి కోసం ఇబ్బందులు తలేత్తుతాయన్నారు. ఈ ఎన్నికల్లో అయినా మల్కాజిగిరి ఎంపీగా కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డిని గెలిపించాలని పిలుపునిచ్చారు. కేసీఆర్ అక్రమ కేసులు పెడుతున్నారని సానుభూతితో ఈటల రాజేందర్ ను బీజేపీ తరపున హుజురాబాద్ ఉప ఎన్నికల్లో గెలిపిస్తే కేంద్రం నుంచి నిధులు తెచ్చారని అని ప్రశ్నించారు. కనీసం హెూంమంత్రి అమిత్ షా తో చెప్పి కేసీఆర్ అవినీతిపై విచారణ జరిపించలేదన్నారు. కేసీఆర్ ను తిడుతున్న ఈటల రాజేందర్, తన కోడుకు కేటీఆర్ ను ఎందుకు తిట్టడంలేదని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు.*





## బట్టర్ మిల్క్, దుస్తులు పంపిణీ

**హైదారాబాద్ (జనంసాక్షి) :** మండుతున్న వేసవిలో అనేక ఇబ్బందులను ఎదుర్కొంటూ విధులు నిర్వహిస్తున్న ఆర్టిసి డ్రైవర్లు, కండక్టర్లు, పాదచారులు, వాహనదారులకు, బట్టర్ మిల్క్, బిస్కెట్స్ అందించి, రోడ్ల పక్కన జీవనం సాగిస్తున్న అనాథలు, నిరాశ్రయులకు దుస్తులు, బట్టర్ మిల్క్ , బిస్కెట్ ప్యాకెట్స్ అందించామని స్కై ఫౌండేషన్ ప్రెసిడెంట్ డాక్టర్. వై. సంజీవ కుమార్ తెలిపారు. వైస్ ప్రెసిడెంట్ ఓ.పావని, సభ్యులు శుభం పాల్గొన్నారు.



## రాకెట్‌లా రంజిత్ రెడ్డి

### వాయువేగంతో ప్రచారం

### ప్రత్యర్థులకు ముచ్చెమటలు

### అన్నివర్గాలతో మమేకం

- సబ్బండ వర్గాల సంక్షేమానికి హామీ
- క్యాంపెయిన్ వన్‌సైడ్‌గా సాగుతుందంటున్న విశ్లేషకులు

2



## రోజురోజుకు కాంగ్రెస్ పార్టీకి పెరుగుతున్న ఆదరణ

- సంక్షేమ పథకాలకు ఆకర్షతులై పార్టీలో చేరికలు
- ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి

**తాండూరు ఏప్రిల్ 22(జనంసాక్షి) :**

రోజురోజుకు కాంగ్రెస్ పార్టీకి ఆదరణ పెరుగుతుందని పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం తాండూరు మండలం చిట్టి ఘనపూర్ గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పార్టీలో చేరిన వారికి మండల నాయకులతో కలిసి పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రవేశపెట్టిన ఆరుగ్యారెంటీ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి గుర్తింపు లభిస్తుంది అని తెలిపారు.



చేవెళ్ల పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో తాండూర్ మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగప్ప, ఉత్తమ్ చందు, రాజు పటేల్, గ్రామస్తులు, పార్టీ లో చేరినవారు, మహిళలు, యూవకులు పాల్గొన్నారు.

## దేశ భవిష్యత్తును మార్చే ఎన్నికలివి

ఇండియా కూటమిలో ఒకరంటే ఒకరికి పడదు

పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయెల్ వ్యాఖ్యలు

ప్రత్యేక నిధులు తెచ్చి చేవెళ్లను అభివృద్ధి చేస్తా..

నామినేషన్ దాఖలు చేసిన కొండా విశ్వేశ్వర్ రెడ్డి



మెయిన్‌లో

# బిడ్డ బెయిల్ కోసం కేసీఆర్ పార్టీని మోడీ వద్ద తాకట్టు





ఎంపీగా గెలిపించి, తనను ఢిల్లీకి పంపించారని గుర్తుచేశారు. రాజకీయాల్లో పడిపోతున్న తనకు కేసీఆర్ తో పొరాడెంత బలం ఇచ్చింది మల్కాజిగిరి ప్రజలు, కార్యకర్తలేనని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఇక్కడ ఎంపీగా చేసిన పోరాటంతోనే తాను అధిష్టానాన్ని ఆకర్షించి పీసీసీ చీఫ్, సీఎం అయ్యానని గుర్తుచేశారు. మల్కాజిగిరి నియోజకవర్గాన్ని నేనుప్పుడు మార్చిపోనన్నారు. బీఆర్ఎస్ ఈ ప్రాంతాన్ని పూర్తిగా నిర్లక్ష్యంగా చేసిందని, ఇక్కడ అభివృద్ధి లేనందునే కోకాపేటలోఎకరానికి రూ.100 కోట్లు పెరిగినట్లు ఇక్కడ భూముల రేట్లు పెరగలేదన్నారు. పదేళ్లలో బీఆర్ఎస్ సర్కార్ ఇచ్చిన ఇళ్ల లెన్ని అని సీఎం ప్రశ్నించారు.

పదేళ్లలో ప్రధానీ మోడి తెలంగాణ అభివృద్ధికి చేసిందేమీ లేదని రేవంత్ రెడ్డి అన్నారు. అకలి ఇండెక్స్ లో 125 దేశాల్లో 11వ స్థానం లో ఉందని ఇది నరేంద్ర మోదీ పాలనకు నిదర్శమని మండిపడ్డారు. ఆయన రైతు వ్యతిరేక చట్టాలు తెస్తే.. అవి రద్దయ్యే వరకు కాంగ్రెస్ పోరాటం చేసిందని గుర్తు చేశారు. ప్రధాని మోడీ క్షమాపణలు చెప్పేలా రైతులు సుదీర్ఘ పోరాటం చేశారని అన్నారు. ప్రధాని ఓటమి భయంతోనే మతాల మధ్య చిచ్చు పెట్టేలా మాట్లాడుతున్నారని సీఎం మండిపడ్డారు. హిందువుల ఆస్తులు ముస్లీంలకు పంచి పెడుతామని మోడి తప్పుడుప్రచారం చేస్తున్నారని చెప్పారు. మతాల మధ్య చిచ్చు పెట్టి రాజకీయ పబ్బం గడుపుకోవాలని బీజేపీ ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. దేశాన్ని మత సమరస్యానికి చిహ్నంగా ఉండేలా భారత రాజ్యాంగాన్ని రూపొందించిందని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. మతాలు, భాషల మధ్య చిచ్చు పెట్టి బీజేపీ గెలవాలని చూస్తోందని, దేవుడి పేరు మీదు రాజకీయ చేసే వారిని పొలిమేర వరకు తరిమి కొట్టాలని రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇన్ చార్జీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్కీగౌడ్, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, కంటోన్మెంట్ కాంగ్రెస్ అభ్యర్థి శ్రీగణేష్, మాజీ ఎమ్మెల్యేలు మైనంపల్లి హన్మంతరావు, సుధీర్ రెడ్డి, కూన శ్రీశైలం గౌడ్, జిల్లా అధ్యక్షుడు సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డి, సీపీఐ రాష్ట్ర నాయకులు చాడ వెంకట్ రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ తోటకూర వజ్రేష్ యాదవ్, బండి రమేష్, కోలాన్ హన్మంత్ రెడ్డి, మందముల పరమేశ్వర్ రెడ్డి, నక్కా ప్రభాకర్ గౌడ్ పాల్గొన్నారు.

## ఎంపి, ఎమ్మెల్యే ను కలసిన టిపిసిసి ఓబీసీ కన్వీనర్ సునీత సంపత్



తాండూరు ఏప్రిల్ 22(జనంసాక్షి) : టిపిసిసి ఓబీసీ కన్వీనర్ గా సునీత సంపత్ నియామకం అయిన శుభ సందర్భంగా సోమవారం తాండూ రు పట్టణం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజా భవన్ లో చేవెళ్ల పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి మరియు తాండూరు నియోజక వర్గ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందజేశారు. టిపిసిసి ఓబీసీ కన్వీనర్ గా గుర్తించి పదవి అప్పగించినందుకు గాను కృతజ్ఞతలు తెలిపారు. నాపై నమ్మకం ఉంచి టిపిసిసి ఓబీసీ కన్వీనర్‌గా నియామక పత్రం అందేసినందు గాను మీ నమ్మకాన్ని ఓమ్ము చేయకుండా పార్టీ శ్రేయస్సు కోసం కృషి చేస్తానని వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

## బండ్లగూడ జాగీర్ భారాస కార్పొరేటర్లు కాంగ్రెస్‌లోకి చేరికలు



**రాజేంద్రనగర్, ఎప్రిల్ 22 (జనం సాక్షి)**
బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ అవిశ్వాస తీర్మానం లో నెగ్గిన డిప్యూటీ మేయర్ తో సహా కార్పొరేటర్లు నలుగురు మినహాయించి మిగతా 12 మంది కార్పొరేటర్లు కాంగ్రెస్ పార్టీలో చేరారు. భారాస డిప్యూటీ మేయర్ పి రాజేందర్ రెడ్డి, కార్పొరేటర్లు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు తలారి చంద్రశేఖర్, లతా ప్రేమ్ గాడ్, శ్రీనాథ్ రెడ్డి, నికిల సంగారెడ్డి, సంతోషి రాజిరెడ్డి, అస్లంబిన్ అబ్దుల్లా, ఆసియా కాజా, శ్రీనాథ్ రెడ్డి,పుష్పమ్మ శ్రీనివాస్ రెడ్డి, ముద్దం రాము, , లు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ స్రవంతి నరేందర్, నాయకులు టింకు రెడ్డి, సందీప్, సదానంద్ గౌడ్, దీపక్, తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ కార్మికుల విధుల నిర్వహణ పరిశీలించిన కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి



**ఎల్బీనగర్, ఏప్రిల్ 22 (జనం సాక్షి) :**
హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి నేడు కాలనీ వాసులకు ఫిర్యాదు మేరకు డివిజన్లోని కామల నగర్ లో పారిశుద్ధ కార్మికుల విధి నిర్వహణ పరిశీలించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు పారిశుద్ధ కార్మికులు విధులు నిర్వహించడం లేదని కాలనీ లో చెత్తను ఊడ్చి తీయకుండా అలాగే వదిలేయడంతో మరలా అది గాలికి ఊడ్చిన ఉడ్చ నట్టే అవుతుందని కాలనీ వాసులు వివరించడంతో. స్పందించిన కార్పోరేటర్ సంబంధి త శానిటేషన్ సూపర్వైజర్ రాజ్ కుమార్ పిలిపించి పారిశుద్ధ కార్మికులు విధులు సక్రమంగా నిర్వహించాలని, అదేవిధంగా ఊడ్చిన చెత్తను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాల ని. మరల కాలనీ వాసుల నుండి ఎలాంటి ఫిర్యాదులు రాకుండా తీసుకోవాలని వారు తెలిపారు.ఈ కార్యక్రమం లో కాలనీ అధ్యక్షులు టీవీ రావు, ఉపాధ్యక్షులు మల్లికార్జున్, ప్రధాన కార్యదర్శి సుబ్బా రావు, సంక్షేమ సంఘం సభ్యులు దివాకర్, లింగం, పుష్ప రంజలి మరియు కాలనీ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు...

# రాకెట్‌లా రంజిత్ రెడ్డి





## వాయువేగంతో ప్రచారం

### ప్రత్యర్థులకు ముచ్చెమటలు

### అన్నివర్గాలతో మమేకం

- సబ్బండ వర్గాల సంక్షేమానికి హామీ
- క్యాంపెయిన్ వన్‌సైడ్‌గా సాగుతుందంటున్న విశ్లేషకులు



**రంగారెడ్డి, ఏప్రిల్ 22 (జనంసాక్షి) :**
చేవెళ్ళ పార్లమెంట్ స్థానానికి కాంగ్రెస్ తరఫున పోటీ చేస్తున్న డాక్టర్ జి. రంజిత్ రెడ్డి ఎలక్షన్ క్యాంపెయిన్లో రాకెట్లా దూసుకెళుతున్నారు. గడచిన 15 రోజులుగా ఆయన ఎన్నికల ప్రచారం వాయు వేగంతో సాగుతున్నది. ఒకవైపు బూత్ కార్యకర్తల సమావేశాలు, కార్నర్ మీటింగ్లు, వ్యవస్థాగతమైన అంశాలను పరిష్కరిస్తూ అడుగులు వేస్తున్నారు. రంజిత్ రెడ్డి స్పీడ్ కు ఆయన ప్రత్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి, కాసాని జ్ఞానేశ్వరులకు ముచ్చెమటలు పడుతున్నాయి.

రంజిత్ రెడ్డి మాత్రమే కాకుండా తన సతీమణి గడ్డం సీతారెడ్డి, తనయ పూజా ఆకాంక్ష రెడ్డి, కుమారుడు రాజ్ ఆర్యన్ రెడ్డి సైతం అన్ని వర్గాలతో మమేకం అవుతూ.. సబ్బండవర్గాల సంక్షేమానికి కృషి చేస్తామని హామీనిస్తూ ముందుకు కదులుతున్నారు. చేవెళ్ళ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఆరు గ్యారంటీ లకు అప్లయ్ చేసిన అర్హులకు న్యాయం చేస్తామని చెబుతూ ప్రజల్లోకి వెళు తున్నారు. రంజిత్ రెడ్డి అండగా ఎలక్షన్ క్యాంపెయిన్న తన కుటుంబీకులు క్యాంపెయిన్ చేయడంతో వార్ వన్‌సైడ్‌గా సాగుతుందంటున్న విశ్లేషకులు వ్యాఖ్యానిస్తున్నారు.

**అగ్రభాగాన.. డిఫరెంట్ పద్ధతుల్లో..**



రాష్ట్రంలో లోక్‌సభ ఎన్నికల ప్రచారం ఇప్పుడు మరింత ఊపందుకుంది. అభ్యర్థులు ఎవరికి వారుగా తమదైన శైలిలో క్యాంపెయిన్‌లో దూసుకుపోతున్నారు. గడప గడపకు ప్రచారం, వీధుల్లో క్యాంపెయిన్, రోడ్ షోలు, కార్నర్ మీటింగులు, బహిరంగ సభలతో తెలంగాణ హోరెత్తుతోంది. అభ్యర్థులందరూ ఈ రకమైన ప్రచారపర్వానికి తెరతీసినప్పటికీ... వారిలో కొందరే జనాన్ని ఆకట్టుకోగలుగుతున్నారు. వారి మనసులను గెలుచుకోగలుగు తున్నారు. అలాంటి వారిలో అగ్రభాగాన ఉన్నారు చేవెళ్ల కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డి. రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు ముగియగానే లోక్‌సభ ఎలక్షన్ల వేడి రాజుకుంది. ఈ క్రమంలో డిసెంబరు నుంచి అంటే దాదాపు ఐదు నెలల ముందే రంజిత్ రెడ్డి.. ఎన్నికల వ్యూహాన్ని రచించుకున్నారు. తనదైన శైలిలో ప్రతికలు, ఛానళ్లు, మీడియా, సోషల్ మీడియా ద్వారా ఒక డిఫరెంట్ పద్ధతుల్లో ప్రచారాన్ని వేడెక్కించారు. తాను గత ఐదేండ్లలో చేసిన అభివృద్ధి, మరోసారి గెలిపిస్తే ఏం చేస్తాననే హామీలతో కూడిన ఒక బహిరంగ పత్రాన్ని ఆయన ఇప్పటికే విడుదల చేశారు. తద్వారా ప్రత్యర్థుల గుండెల్లో రైళ్లను పరిగెత్తించారు. మరోవైపు తాను బీఆర్ ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో ఎందుకు చేరాల్సి వచ్చిందో పేర్కొంటూ సహేతుకమైన కారణాలతో ప్రజలకు వివరించా రు. దీంతో పాటు హస్తం పార్టీ అభ్యర్థినైన తనకెందుకు ఓటేయాలి..? బీజేపీని ఎందుకు ఓడించాలి..? ఆ పార్టీ మూడోసారి గెలిస్తే దేశానికే వచ్చే ప్రమాదమేంటి...? తెలంగాణకు ఆ పార్టీ ఏ రకంగా హానికరమనే అంశాలను ఓటర్లకు ఓపిగ్గా విడమరిచి చెబుతూ ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. దీంతో ఆయనకు ప్రధాన ప్రత్యర్థి , బీజేపీ అభ్యర్థి అయిన కొండా విశ్వేశ్వరరెడ్డికి ఏం చేయాలో పాలుపోవటం లేదు. ఈ క్రమంలో రంజిత్ ప్రచారం... చేవెళ్లలో వన్‌సైడ్‌గా మారిందంటూ రాజకీయ విశ్లేషకులు వ్యాఖ్యానిస్తు న్నారు. ఆయన భార్య సీతారెడ్డితోపాటు కూతరు, కుమారుడు కూడా ప్రచారంలో పాల్గొనటం రంజిత్‌కు కలిసొచ్చే అదనపు అంశం, బలం అవుతుందని పలువురు చెబుతున్నారు.

# మధు ముదిరాజ్‌కు అన్నివైపులా మద్దతు

• చిట్కుల్‌లోని క్యాంప్ కార్యాలయానికి తరలొస్తున్న ప్రజలు • మెజారిటీ సాధించేందుకు కృషి చేస్తామంటూ 'నీలం'కు హామీలు



**పటాన్‌చెరు, ఏప్రిల్ 22 (జనంసాక్షి)**
మెదక్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్‌కు పలువురు తమ మద్దతును ప్రకటిస్తున్నారు. చిట్కుల్ ఎంపీ అభ్యర్థి క్యాంప్ ఆఫీస్‌కు విచ్చేస్తున్న పలువురు ఆయనను ఘనంగా శాలువాలతో సన్మానించి, సంఘీభావం తెలుపుతున్నారు. సోమవారం వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన పలువురు మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం ముందు ముదిరాజ్‌ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నీలం మధును శాలువాలతో సన్మానించి తమ సంపూర్ణ మద్దతును ప్రకటించారు. సంగారెడ్డికి చెందిన లావణ్య, జిన్నారం శ్రీనివాస్, బోరబండ కే ఎస్ నగర్ నుంచి సురేష్, బిఎన్ఆర్ టౌన్ షిప్ నుంచి ఇంద్రేశం, వేలిమల తండ నుంచి భాస్కర్, గణపురం నుంచి వెంకటేశం, కడకంచి నుంచి సత్యనారాయణ, ప్రశాంత్, వెంకటాపూర్ అగ్రహారం నుంచి నీలగిరి గౌడ్, గుమ్మడిదల నుంచి శ్రీకాంత్ తదితరులు తమ తమ అనుచరులతో నీలం మధుని కలిసిన వారిలో ఉన్నారు.

**భానూర్ కాంగ్రెస్ నేతలతో మధు**

పటాన్ చెరు మండలం భానూర్ గ్రామ కాంగ్రెస్ నేతలను నీలం మధు కలిశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ శ్రీహరి మేఘమాల, పార్టీ మండల ప్రెసిడెంట్ రమేష్ రెడ్డిలను శాలువాలతో సన్మానించి, వారితో భేటీ అయ్యారు. పార్లమెంటు ఎన్నికలలో అనుసరించాల్సిన అంశాలపై వారితో చర్చించారు. గత అసెంబ్లీ ఎన్నికలలో మాదిరి కష్టపడి కాంగ్రెస్ పార్టీ గెలుపునకు పాటుపడాలని సూచించారు. ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ విజయానికి అహర్నిశలు కృషి చేస్తామని మాజీ సర్పంచ్ శ్రీహరి మేఘమాల అభ్యర్థి నీలం మధుకి హామీనిచ్చారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నదని, కాంగ్రెస్ తరపున ఎంపీ ప్రాతినిధ్యం అవసరం ఎంతైనా ఉన్నదని పేర్కొన్నారు. ఆ దిశగానే కార్యకర్తలను సమాయత్తం చేసి, అధిక మెజారిటీ సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ యాదగిరి, మాజీ ఉపసర్పంచ్ నసీం ఇక్బాల్, వార్డు సభ్యులు టంగుటూరి శ్రీనివాస్, అంబారి శ్రీనివాస్, మాజీ వార్డు సభ్యులు ప్రభు, సీనియర్ నాయకులు కుమ్మరి శివయ్య తదితరులు పాల్గొన్నారు.





# అందరికీ ఆరు గ్యారంటీలు తెస్తా

**చేవెళ్ళ ప్రజలకు సంక్షేమం చేయడమే నా లక్ష్యం : కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్ రెడ్డి**

**తాండూరు, పరిగి నియోజకవర్గాల్లో ఎన్నికల ప్రచారం**



**తాండూరు/రంగారెడ్డి (జనంసాక్షి)**
చేవెళ్ళ పార్లమెంట్ పరిధిలో ప్రతి అర్హుడికి ఆరు గ్యారంటీలకు తీసుకువచ్చేందుకు తాను పూర్తి స్థాయిలో కృషి చేస్తానని ఎంపీ డాక్టర్ జి. రంజిత్ రెడ్డి పేర్కొన్నారు. తన ప్రాంతంలో ప్రతి ఇంటికి సంక్షేమం అందేదాకా తాను నిద్రపోనని ఆయన వ్యాఖ్యానించారు. శనివారం తాండూరు అసెంబ్లీ నియోజకవర్గం పెద్దేముల్ మండలం గొట్లపల్లి, తట్టెపల్లి గ్రామాల్లో ఎంపీ రంజిత్ రెడ్డి విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యేలు టీ రాంమోహన్ రెడ్డి, బి. మనోహర్ రెడ్డితో ఆయన ప్రచారం చేశారు. అయితే, తొలుత తాండూరులో ఆయన వినూత్నంగా ఎద్దులబండి మీద ప్రచారం చేపట్టారు. అనంతరం రెండు నియోజక వర్గాల్లో ఆయన మాట్లాడుతూ రంజిత్ రెడ్డి మాట్లాడుతూ చేవెళ్ళ వైవిధ్యభరితమైందని చెప్పారు. ఎందుకంటే, తమ పార్లమెంట్ ప్రాంతమని, హైదరాబాద్ నగరానికి కూరగాయలు, పూవ్వుల నుంచి సాఫ్ట్ వేర్ దాకా ఎగుమతి చేస్తుందని చెప్పారు. హైదరాబాద్ మహానగర వంటింట్ల కూరగాయలు, కూరలు మనయేనని దేవునింట్ల పూవ్వులు తమవేనని... కంప్యూటర్లలో సాఫ్ట్వేర్ కూడా మనవేనని నొక్కి చెప్పారు. తాను ఎంత అదృష్టవంతున్ని అయితే ఈ ఇంత గొప్ప నియోజకవర్గానికి ఎంపీని అవుతానని గుర్తు చేశారు. అయితే, ఈ అదృష్టం చేవెళ్ళ ప్రజలు ఇచ్చిన అవకాశమని అదే అదృష్టం ప్రతి చేవెళ్ళ బిడ్డ కళ్ళల్ల చూసేదాకా తాను ప్రజాక్షేత్రంలో ఉంటానని వివరించారు. చేవెళ్ళ ప్రజలకు అందుబాటులో లేని నాయకుడితో తనకు ఏమాత్రం పోటీ కాదని రంజిత్ రెడ్డి తన రాజకీయ ప్రత్యర్థికి చురకులు అంటించారు. బీజేపీ హయాంలో కేవలం ఒకరిద్దరు పెట్టుబడిదారులు మాత్రమే లబ్ధి పొందినట్టు తెలిపారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తేనే పేదలకు న్యాయం జరుగుతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. గత ఎన్నికల్లో తాను అభివృద్ధి, అందుబాటు వంటి నినాదాలతో బరిలో నిలిచానని ఈసారి పంచసూత్రాలతోప్రజల ముందుకు వస్తున్నట్టు వివరించారు. అవి అభివృద్ధి, అందుబాటు, విద్యా, వైద్యం, సంక్షేమం అని చెప్పుకొచ్చారు. సంపద సృష్టించి దాన్ని పేదలకు పంచడమే తన జెండా ఎజెండా అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు శోభరాణి,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ఈటల రాజేందర్ కోడలు ఇంటింటి ప్రచారం

**ఈటల క్షమితకు శివాజీ విగ్రహ ప్రతిమను అందజేసిన బిజెపి నాయకుడు ఆర్ వెంకట్ నారాయణ**



**శామీర్‌పేట (జనంసాక్షి) :** బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్ గెలుపు కోసం ఆయన కోడలు క్షమిత ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆదివారం రాత్రి మండల కేంద్రం శామీర్ పేటలో బిజెపి నాయకులతో కలిసి ఆమె ఇంటింటి ప్రచారాన్ని చేశారు. బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఇంటింటికి తిరుగుతూ బిజెపి కమలం గుర్తుపై ఓటు వేయాలని కోరారు. దేశం మరింత అభివృద్ధి చెందాలంటే బిజెపికి ఓటు వేయాలని చెప్పారు. ఇంటింటికి తిరుగుతూ కమలం గుర్తు పై ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈటెల క్షమితకు ఆర్ వెంకటనారాయణ దంపతులు శాలువాతో సత్కరించి, పసుపు బొట్టు, చీరను, శివాజీ విగ్రహ ప్రతిమ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి హైమారెడ్డి, బిజెపి నాయకులు హేమారెడ్డి, ఆర్ వెంకట్ నారాయణ, పవన్ గౌడ్, మైసయ్య, ఏ శ్రీనివాస్, శివ, సాయి గౌడ్, శ్రీకాంత్, రమేష్ యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, చందర్ గౌడ్, మాధవరెడ్డి, వెంకటేష్, ప్రసాద్ రెడ్డి, కార్తీక్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మేకవనంపల్లి పిఎసిఎస్ ఆధ్వర్యంలో జొన్నల కొనుగోలు కేంద్రం ప్రారంభం



**మోమిన్‌పేట, ఏప్రిల్ 22(జనంసాక్షి) :** రైతులు పండించిన జొన్నలను కొనుగోలు చేస్తామని మేక వనం పల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ పి అంజిరెడ్డి సీఈవో బాలకృష్ణ పేర్కొన్నారు. సోమవారం నాడు మోమిన్పేట్ మండల పరిధిలోని మేకవరం పల్లి లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో జొన్నల కొనుగోలు కేంద్రాన్ని రైతులతో కలిసి ఆయన కేంద్రాన్ని ప్రారంభించారు. రైతులు పండించిన జొన్నలను తమ కార్యాలయంలో అమ్ముకోవచ్చని రైతులకు తెలిపారు. ఈ జొన్నల తెలుగు కేంద్రాన్ని మార్క్ఫెడ్ వారి ఆధ్వర్యంలో నాణ్యమైన జొన్నలను కొనుగోలు చేస్తామని అన్నారు. మంచి నాణ్యమైన జొన్నలకు ప్రభుత్వం ద్వారా 3180 రూపాయలను కొనుగోలు చేస్తున్నామని ఆయన అన్నారు. నాణ్యమైన జనులు మట్టి పెల్లలు రాళ్లు. దెబ్బతిన్న రంగు మారిన ధాన్యాలు కృంగిపోయిన ధాన్యాలను ఉండకుండా చూసుకోవాలి ఆయన పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఈ నియమ నిబంధనలు పాటించాలని అన్నారు. మార్కెట్కు జొన్నలు తెచ్చినవారు వారి వెంట మండల వ్యవసాయ అధికారి నుండి జొన్న పంట సాగు ధ్రువీకరణ పత్రం పత్రం. పట్టా పాస్ బుక్ జిరాక్స్. ఆధార్ కార్డు జిరాక్స్. బ్యాంక్ పాస్బుక్ జిరాక్స్ తో పాటు సరియైన ఫోన్ నెంబర్ను అధికారులకు ఇవ్వాలని సూచించారు. ఇవన్నీ ఇచ్చిన వారికి ఆన్లైన్లో రైతులకు నేరుగా అకౌంట్లో నగదు బదులు చేస్తారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధికారులు యాదయ్య . జహంగీర్ . ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# కుత్బుల్లాపూర్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే కేపీ వివేకానంద



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 22 (జనంసాక్షి) :** పార్లమెంట్ ఎన్నికలలో బిఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు కోసం కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే షీపీ వివేకానంద గౌడ్ నియోజకవర్గం పరిధిలోని గాజులరామారం డివిజన్ పరిధిలోని మెట్ కాని గూడ, మారుతి నగర్, పెద్దమ్మ గడ్డ, సూరారం డివిజన్ పరిధిలోని మార్కండేయ నగర్, సూరారం లలో డివిజన్ కార్పొరేటర్లు రావుల శేషగిరి, మంత్రి సత్యనారాయణతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా ప్రజాసేవలో నిరంతరం పనిచేస్తున్న రాగి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలి పదవుల కోసం పాకులాడే బిజెపి, కాంగ్రెస్ నాయకులకు తగిన బుద్ధి చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పరిచే శ్రీనివాస్, పుప్పాల భాస్కర్ ,సిద్దిక్, హేమలత రెడ్డి, కస్తూరి బాలరాజ్, కమలాకర్, చెట్ల వెంకటేష్, చిన్న చౌదరి, సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

## జోరందుకున్న కాంగ్రెస్ ఇంటింటి ఎన్నికల ప్రచారం



కోడంగల్ రూరల్ (జనంసాక్షి) : కొడంగల్ నియోజకవర్గ కాంగ్రెస్ యూత్ ప్రెసిడెంట్ నందారం బంటు రాజు గోపాల్ ఆధ్వర్యంలో ఎంపీ ఎన్నికల సందర్భంగా ఇంటింటి ప్రచారం ముమ్మరంగా సాగింది.

## బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రచారాన్ని విజయవంతం చేద్దాం

- నాగర్‌కర్నూల్ పార్లమెంటు అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్
- గులాబీ సైన్యం పెద్ద ఎత్తున మద్దతు తెలిపాలని పిలుపు
- తలకొండపల్లి మాజీ ఎంపీపీ సిఎల్ శ్రీనివాస్ యాదవ్



కడ్తాల్/తలకొండపల్లి ఏప్రిల్ 22 (జనంసాక్షి): బీఆర్ఎస్ పార్టీ పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా నాగర్ కర్నూల్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కల్వకుర్తి నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్,తో కలిసి బుధవారం తలకొండపల్లి,కడ్తాల్,మాడ్గుల్,మండలంలో రోడ్ షో,కార్నర్ మీటింగ్ నిర్వహిస్తున్నామని ఆమనగల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,సీనియర్ నాయకులు ఒరుగంటి వెంకట్ రెడ్డి,లతో కలిసి బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సిఎల్ శ్రీనివాస్ యాదవ్,పత్రికా ప్రకటనలో తెలిపారు.బుధవారం ఉదయం 10 గంటలకు చుక్కాపూర్ నుండి ప్రారంభించి ఖానాపూర్, వెంకట్రావుపేట్, గట్టు ఇప్పలపల్లి, మెదక్‌పల్లి, రాంపూర్, చంద్రధన,తలకొండపల్లి,పడకల్ గ్రామాల్లో నిర్వహిస్తున్నట్లు ఎన్నికల ప్రచారం ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని ప్రజాప్రతినిధులు,మాజీ ప్రజాప్రతినిధులు,గ్రామ కమిటీ అధ్యక్షులు,రైతు అధ్యక్షులు,యువజన విభాగం అధ్యక్షులు,వివిధ కమిటీల,నాయకులు బీఆర్ఎస్ శ్రేణులు,అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## బిజెపి అభ్యర్థులను గెలిపించాలి

**జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి**

**23న జరిగే విశ్వకర్మ ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయాలి**



ఎల్బీనగర్ ఏప్రిల్ 22 (జనంసాక్షి) : రాష్ట్రంలో విశ్వబ్రాహ్మణులంతా కలిసి బిజెపి పార్లమెంట్ అభ్యర్థులను గెలిపించాలని జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి అన్నారు. సోమవారం నాడు 23న జరిగే విశ్వకర్మ ఆత్మీయ సమ్మేళనానికి సంబంధించిన కరపత్రాన్ని తన కార్యాలయంలో అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాథం, ఆవంచ మురళితో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తల్లోజు ఆచారి మాట్లాడుతూ 23న నాగోల్‌లోని శుభం కన్వెన్షన్ హాలులో జరిగే విశ్వబ్రాహ్మణ ( విశ్వకర్మ) ఆత్మీయ సమ్మేళనానికి విశ్వకర్మ బంధువులంతా హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మల్కాజ్గిరి పార్లమెంటు బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్ ముఖ్య అతిథులుగా హాజరవుతారని ఈ సమావేశానికి పెద్ద ఎత్తున ఉప్పల్, ఎల్బీనగర్ నియోజకవర్గ విశ్వబ్రాహ్మణులందరూ తరలిరావాలని పేర్కొన్నారు. మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గంలో బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్ కు విశ్వబ్రాహ్మణులంతా మద్దతు తెలిపి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని సూచించారు.

# బిఆర్ఎస్ పాలనతోనే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిసాధ్యం

- కాంగ్రెస్ పాలన పేరు గొప్ప.. ఊరు దిబ్బ
- గత 4 నెలల పరిపాలనలో ప్రజలకు చేసిందేమి లేదు
- చేవెళ్ల ఎంపి అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి
- నాయకులు, కార్యకర్తలకు శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీపిలుపు



శేరిలింగంపల్లి, ఏప్రిల్ 22 (జనంసాక్షి) : తెలంగాణ రాష్ట్రంలో నిర్మాణాత్మక అభివృద్ధి జరగాలంటే అది కేవలం బిఆర్ఎస్ ప్రభుత్వంతోనే సాధ్యపడుతుందని చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థిగా బరిలో నిలిచిన కాసాని జ్ఞానేశ్వర్ ను శేరిలింగంపల్లి ప్రజలు అఖండమైన మెజార్టీ ఓట్లతో ఆశీర్వదించాలని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ పిలుపునిచ్చారు. ఈ మేరకు సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంగళవారం చేవెళ్ల అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ భారీ ర్యాలీతో బయలుదేరి రాజేంద్ర నగర్ తహసిల్దార్ కార్యాలయంలో ఎంపి అభ్యర్థిగా నామినేషన్ ను దాఖలు చేయనున్నారని, కావున నియోజకవర్గ పరిధిలోని కార్పొరేటర్లు, ఆయా డివిజన్లో అధ్యక్షులు, పార్టీ నాయకులు కార్యకర్తలు కాసాని జ్ఞానేశ్వర్ ర్యాలీకి ఉప్పెనగా తరలిరావాలని అరికపూడి ఆశాభావం వ్యక్తంచేశారు. రాష్ట్రంలో గత నాలుగు నెలలుగా కాంగ్రెస్ పాలనలో ప్రజలకు ఒరిగిందేమీ లేదని... పేరు గొప్ప... ఊరు దిబ్బ అన్నచందంగా తయారైందని, ఎలాంటి అభివృద్ధి ముందుకు సాగడం లేదని గాంధీ ఆరోపించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో నెలకొన్న పలు సమస్యలు, చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై ప్రభుత్వం నుండి ఎలాంటి సహకారం అందడం లేదని ఎద్దేవా చేశారు. ప్రజా పాలన అని గొప్పలు చెప్పుకునే ప్రభుత్వం ప్రజలకు కనీస అవసరాలు, మౌలిక వసతులను కల్పించలేకపోతుందని, కాలయాపన చేస్తూ అభివృద్ధి ని పూర్తిగా విస్మరిస్తుందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటినుండే శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని ఆయా కాలనీలలో సరిగ్గా విధిదీపాలు లేవని, పారిశుధ్యం, రోడ్లు, డ్రైనేజీ వంటి పనులను చేపట్టకుండా వ్యవస్థలను నిర్వీర్యం చేస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రం పురభివృద్దిని సాధించాలంటే తప్పకుండా కెసిఆర్ నేతృత్వంలోని బిఆర్ఎస్ ప్రభుత్వమే తిరిగి అధికారాన్ని చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు.

## మంచి భవిష్యత్ విద్యతోనే సాధ్యం

**చెడువ్యసనాలకు విద్యార్థులు దూరంగా ఉండాలి**

**ప్రముఖ వక్త డాక్టర్ భాస్కరయోగి**




చేవెళ్ల, ఏప్రిల్ 22 (జనంసాక్షి) మంచి భవిష్యత్ విద్యతోనే సాధ్యమని ప్రముఖ వక్త డాక్టర్ భాస్కరయోగి పేర్కొన్నారు. సోమవారం చేవెళ్ల మండల కేంద్రంలోని స్థానిక వివేకానంద కళాశాలలో డిగ్రి ఫైనల్ ఇయర్ విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు కలిసి వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో విద్యార్థులు కళాశాలకు ఉన్న మధుర తీపి జ్ఞాపకాలు నెమరు వేసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య



అతిథిగా విచ్చేసిన ప్రముఖ వక్త డాక్టర్ భాస్కర యోగి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ... ప్రతి పనిలోనూ ప్రయత్నంలోపం లేకుండా పట్టుదలతో ముందుకు నడుస్తే తానుగా స్వంత మవుతుందన్నారు. విద్యార్థినీ విద్యార్థులకు విద్య పరంగా ఆసక్తి కరమైన అంశాన్ని ఎంచుకుని దాని సాధించే దిశగా కృషి చేయాలని, సమాజానికి ఉపయోగపడే పౌరులుగా జీవితాన్ని మలుచుకోవాలని తెలిపారు. అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకుంటున్నాయి. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సి.జైపాల్ రెడ్డి, డైరెక్టర్ సి ఇంద్రసేనా రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## హస్తం గుర్తుకు ఓటు వేయండి.. ఎంపీ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించండి

**శేరిలింగంపల్లిలో భారీ మెజారిటీతో గెలిచి కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం**

**కార్పొరేటర్ పూజిత జగదీశ్వర్ గౌడ్**

శేరిలింగంపల్లి, ఏప్రిల్ 22 (జనంసాక్షి) : హస్తం గుర్తుకు ఓటు వేయడం ద్వారా నిజమైన అభివృద్ధికి నాంది పలకాలని హాఫీజ్ పేట్ డివిజన్ కార్పొరేటర్, సీనియర్ మహిళా కాంగ్రెస్ నేత ఉచిత జగదీశ్వర్ గౌడ్ పిలుపునిచ్చారు. ఈ మేరకు డివిజన్ పరిధి నందిని నగర్, అంబేద్కర్ నగర్ తదితర ప్రాంతాలలో చేవెళ్ల పార్లమెంటరీ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి పూజిత జగదీశ్వర్ గౌడ్ ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని కొనసాగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గం హాఫీజ్ పెట్ డివిజన్ నందిని నగర్, అంబేద్కర్





నగర్ ప్రాంతాలలో ప్రజలు కాంగ్రెస్ పార్టీని విశేషంగా ఆదరిస్తున్నారని, తప్పకుండా భారీ మెజార్టీతో రంజిత్ రెడ్డి గెలుపును ఆశిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలంతా విశ్వసించి ఇటు రాష్ట్రం తోపాటు కేంద్రంలో సైతం కాంగ్రెస్ పార్టీకి అధికార అందించాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని ఆమె అన్నారు. కాంగ్రెస్ పార్టీ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శేరిలింగంపల్లి ప్రజలపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము కానేయకుండా ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ గెలుపుకు కృషి చేయాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో శేర్లింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు, యువజన కాంగ్రెస్, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

### పులుమద్ది గ్రామంలో అంగళంగా వైభవంగా

# పెద్దమ్మ తల్లి జాతర మహోత్సవం





**వికారాబాద్ రూరల్ ఏప్రిల్ 22 (జనం సాక్షి) :** వికారాబాద్ నియోజకవర్గంలోని ఫుల్ మద్ది గ్రామంలో అంగడంగా వైభవంగా పెద్దమ్మ తల్లి జాతర ఉత్సవం భక్తిశ్రద్ధలతో రాజకీయాలక తీతంగా వైభవంగా నిర్వహించారు సోమవారం గ్రామంలోని తాజా మాజీ సర్పంచ్ మాధవరెడ్డి మాజీ సర్పంచ్ శ్వేతా శివయ్య ఎంపిటిసి సభ్యులు అనసూ జా ఇతర గ్రామ పెద్దలు సమక్షంలో గ్రామంలో జాతర స్వామి వైభవంగా నిర్వహించారు బండ్ల ఊరేగింపు కార్యక్రమంతో జాతర ఉత్సవం ప్రారంభించారు అనంతరం బోనాలు ఊరేగింపు రథోత్సవం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జాతర నిర్వాహకులు మాధవరెడ్డి తెలిపారు గ్రామంలో పెద్దమ్మ తల్లికి భక్తి శ్రద్ధలతో నైవేద్యం సమర్పిస్తే కోరిన కోరికలు నెరవేరుతాయని గ్రామస్తుల నమ్మకం అని తెలిపారు

ఈ జాతర ఉత్సవానికి గ్రామపులే కాక ఇతర గ్రామాల నుండి ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు సూచించారు ఈ జాతర ఉత్సవం సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు వారు సూచించారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని నిర్వాహణ కమిటీ సభ్యులు సూచించారు

# ప్రజలకు సేవచేయడానికే రాజకీయాల్లోకి

- మరోసారి ఆశీర్వదించండి అభివృద్ధి పరుస్తా.
- కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు పక్క అమలు.
- చేవెళ్ల పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి.
- మతతత్వ పార్టీలకు బుద్ధి చెప్పే సమయం వచ్చింది
- ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి

తాండూరు ఏప్రిల్ 22(జనంసాక్షి): మరోసారి ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తామని చేవెళ్ల పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి అన్నారు.సోమవారం పెద్దేముల్ మండలంలోని గొట్లపల్లి,తట్టేపల్లి గ్రామాలలో చేవెళ్ల పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డికి మద్దతుగా స్థానిక ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గడిచిన ఎన్నికల్లో ప్రజల ఆశీస్సులతో రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో వచ్చిందన్నారు.ఇచ్చిన మాట ప్రకారం రెండు రోజుల్లోనే రెండు గ్యారెంటీ లను అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు .అతి త్వరలో రైతు రుణమాఫీ చేయబోతున్నా మని తెలిపారు.రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉందని, భవిష్యత్తులో ఏ పని జరగాలన్న అభివృద్ధి జరగాలన్నా అది కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం అవుతుందని ప్రజలు గ్రహించాలని సూచించారు.గుడి పేరుతో,మతం పేరుతో ఓట్లు అడిగే వారికి బుద్ది చెప్పే సమయం వచ్చిందన్నారు.పదేళ్ల బి ఆర్ ఎస్, బిజెపి పార్టీ ప్రభుత్వంలో చేవెళ్ల పార్లమెంట్ కు చేసింది శూన్యమని గుర్తు చేశారు.రాజ్యాంగంను మార్చే పనిలో బిజెపి బిజీగా ఉందని , ప్రజలు కేంద్ర ప్రభుత్వంను మార్చడానికి సిద్దంగా ఉన్నారు.మే13న జరిగే ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటేయ్యాలని అన్నారు. చేవెళ్ల పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి మాట్లాడుతూ రాజకీయాల్లోకి సేవ చేయాలనే ఉద్దేశంతో 5 ఏళ్ళ క్రితం ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావడం జరిగిందని అన్నారు. ఎంపీగా పూర్తి సమయం ప్రజల కోసం అభివృద్ధి కోసం పని చేశానని తెలిపారు.బిజెపి అభ్యర్థి ఏ ఒక్క రోజు కూడా చేవెళ్ల ప్రజలకు అందుబాటులో లేరని అన్నారు.ఎన్నికల సమయంలో మాత్రమే ప్రజల్లోకి వచ్చే వ్యక్తి కొండ విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు.ప్రజలు గుర్తించుకొ వాలి అపాయింట్ మెంట్ అడిగే కొండకు రిటైర్మెంట్ ఇచ్చే అవకాశం వచ్చిందన్నారు.వ్యకిగతంగా కుడా చాలా సేవా కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు.

# ధరిత్రిని కాపాడుకుంటామంటూ జాగృతి బృందం ప్రమాణం

**ఎల్బీనగర్ , ఏప్రిల్22, (జనం సాక్షి) :** జాగృతి అభ్యుదయ సంఘం ఛైర్మన్ భావన శ్రీనివాస్ ఆధ్వర్యంలో శారదా నగర్ పార్క్ వేదికగా ఏప్రిల్ 22 ప్రపంచ ధరిత్రి దినోత్సవం వేడుకలు నిర్వహించడం జరిగింది. చెత్త కుప్పను తలపించే ఇంకుడు గుంతను తిరిగి పునరిద్ధరించిన శారదా నగర్ కాలనీ ప్రతినిధులు. భూమిలోకి నీరు ఇంకేట్లు చర్యలు తీసుకుంటాం అన్నారు.భూమాత గర్భ శోకానికి కారణమయ్యే ఒక్కసారి వాడి పారేసే ప్లాస్టిక్ వస్తువుల స్థానంలో తిరిగి వాడుకునే స్టీల్ వస్తువులతోనే కార్యక్రమాలు జరుపుకుంటాము అని తెలిపారు.భూసారాన్ని తగ్గించే కృత్రిమ ఎరువులు, హానికారక వంట ఇంటి అంట్లు తోమే రసాయన సబ్బులు, వాషింగ్ సర్ఫుల వాడకాన్ని తగ్గిస్తూ భూమాతను కాపాడుకుందాం అంటూ సభ్యులతో శారదా నగర్ కాలనీ ప్రధాన కార్యదర్శి కె ఎల్ ఎన్ మూర్తి ప్రమాణం చేయించారు అని తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూమిని మనం కాపాడితే, ఆ భూమాత మనల్ని రక్షిస్తుంది అన్నారు. చెట్టు,చేమ, జంతుజాలం, అన్నింటికీ ఆహార సంపదలను సమకూర్చి కన్నతల్లిలా తనలో సృష్టి అంతటినీ ఇముడ్చు కునేది భూమాతే.... జీవం ఉన్నా, కాలధర్మం చెందినా, పక్షపాత ధోరణి లేకుండా సమానత్వాన్ని చూపేది భూమాతే.... మహదాకాశం నుండి మార్పులు చేర్పులు జరిగి, వాయువు, అగ్ని, అన్ని భూమి లో లయమై, అందరికీ బతుకు తెరువు ఆహారాన్ని కల్పించేది భూమాతే... భూమాత రుణం తీర్చుకోవడం అంటే కేవలం ప్రాత:కాల ప్రమాణంతో సరిపోదు, భూమి కి నష్టం వాటిల్లకుండా అన్ని విధాలా జాగ్రత్తలు తీసుకోవాలి. ఈ భూ మాతకు అనర్ధం జరగకుండా ఉంటే అది మనందరి ఉపయోగం కోసం అని మర్చి పోరాదు. భూమాత, గోమాత, మాతృమూర్తులకు వందనం అని డాఎశిరిపురపు అప్పారావు అన్నారు. మనం నివసిస్తున్న ఈ భూగోళాన్ని కాపాడుకుందాము అని ప్రపంచ పర్యావరణ దినోత్సవం ( ఎర్త్ డే )



22 ఏప్రిల్, 1970 ప్రారంభించి ఇప్పటకి 53 సంవత్సరాలు అయ్యింది. మీకో విషయం తెలుసా? 1970 లో పర్యావరణం బాగానే ఉండేది. ఈ దినోత్సవం మొదలుపెట్టాకే పర్యావరణ కాలుష్యము పెరిగింది. అంటే మాటలే తప్ప ఏ ప్రభుత్వం చేతలు లేవు. ఈ మాత్రం దానికి దినోత్సవాలు ఎందుకు? పోనీలెండి ఇప్పటినుంచి మనమైనా పర్యావరణాన్ని కాపాడుకుంటూ ఈ భూమిపై ఇంకొన్నాళు నివసించడానికి మన కర్తవ్యాన్ని పాటిద్దామంటూ అందరికీ భూ సంరక్షణ కర్తవ్య పాలనా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. సెంట్రల్ ఫిల్మ్ సెన్సార్ బోర్డు సభ్యులు సి హెచ్ వీ ఆర్ కే మూర్తి, పర్యావరణ వేత్త కొండవీటి రాజేందర్ రెడ్డి, శారదా నగర్ కాలనీ సంక్షేమ సంఘం కార్యదర్శి కె యల్ యన్ రావు, సహకార్యదర్శి శ్రీమతి కె ఇందిర, సభ్యులు డి అరుణ, ఎ బాలకృష్ణ, సీనియర్ సిటిజన్స్ ఫోరం అధ్యక్షుడు వి ఆర్ కె హనుమంతరావు, భావరాజు ప్రసాద్, నివాసులు శ్రీనివాస్, యాదగిరి రావు, రామకృష్ణ, డాక్టర్ యస్ అప్పారావు, జాగృతి బృందం శ్రీరంగనాథ్, యాదా రామలింగేశ్వరరావు, మంగపతిరావు, శ్రీరాములు గౌడ్, ప్రభాకర్, రవిశర్మ, సత్యనారాయణ, స్రవంతి, చంద్రశేఖర్ ,మహేష్ వాసులు పాల్గొన్నారు.





# స్కూల్ బస్సు ఢీకొట్టడంతో వ్యక్తి మృతి

**శంషాబాద్, ఏప్రిల్ 22 (జనంసాక్షి) :** రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన ఘటన శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం జరిగింది. స్టేషన్ హౌస్ ఆఫీసర్ నరేందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం శంషాబాద్ మండల పరిధిలోని మల్కారం గ్రామానికి చెందిన దారా కృష్ణయ్య (55) అనే వ్యక్తి మధ్యాహ్నం సుమారు 13:45 గంటలకు షాబాద్ టూ శంషాబాద్ వెళ్లే రోడ్డు దాటుతుండగా, అదే సమయం లో బ్రిలియంట్ గ్రామర్ హైస్కూల్ కు చెందిన స్కూల్ బస్సు నెం. ఏపీ 23 వై 9593 శంషాబాద్ నుండి షాబాద్ రూట్ లో వెళుతున్నది. డ్రైవర్ స్కూల్ బస్సును అజాగ్రత్తగా , నిర్లక్ష్యంగా నడుపుతూ రోడ్డుపై దాటుతున్న ఆయనకు ఢీకొట్టడంతో. దీంతో ఆయన రోడ్డుపై పడిపోయాడు, ముఖంపై, తలకు కాళ్ళకు తీవ్ర గాయాలయ్యాయి. ఘటన స్థలానికి చేరుకున్న అతని కొడుకు తన తండ్రిని హుటాహుటిన శంషాబాద్ లోని సన్‌రైస్ ఆసుపత్రి, తీసుకెళ్లాడు. డ్యూటీ డాక్టర్లు పరిశీలించి దారా కృష్ణయ్య మృతి చెందినట్లు ప్రకటించారు. దీంతో మృతుని కొడుకు తన తండ్రి మరణానికి కారణమైన బస్సు డ్రైవర్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ పోలీసులకు ఫిర్యాదు చేశాడు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## బీసీలకు అండగా ఉన్న కాంగ్రెస్ పార్టీకే పార్లమెంట్ ఎన్నికల్లో మా సంపూర్ణ మద్దతు

### మహేశ్వరం అసెంబ్లీ నియోజకవర్గం కన్వీనర్ వజ్రోజు రవీంద్ర చారి

**మహేశ్వరం ఏప్రిల్ 22 (జనం సాక్షి)**



తెలంగాణ బీసీ ఫెడరేషన్ కులాల సమితి మహేశ్వరం అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ వజ్రోజు రవీంద్ర చారి ఈ మేరకు ప్రెస్ నోట్ విడుదల చేశారు. ముందుగా నన్ను మహేశ్వరం అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ గా ప్రకటించినందుకు రాష్ట్ర అధ్యక్షులు బెల్లరపు దుర్గారావు, ప్రధాన కార్యదర్శి కీర్తి యుగంధర్ లకు ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం 16 కార్పొరేషన్లు ఏర్పాటు చేయడాన్ని స్వాగతిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి, బిసి మినిస్టర్ పొన్నం ప్రభాకర్ కి ,ఇతర మంత్రులందరితో పాటు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి కు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. త్వరలోనే నూతనంగా ఏర్పాటు చేసిన కార్పొరేషన్ లకు పాలకమండలి వేసి, బడ్జెట్ కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే మా రాష్ట్ర కార్యవర్గ పెద్దల ఆదేశాల మేరకు ఫెడరేషన్ కులాల డిమాండ్లకు అనుకూలంగా ఉన్న కాంగ్రెస్ పార్టీకే రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మా పూర్తి మద్దతు ఉంటుందని వజ్రోజు రవీంద్ర చారి తెలియజేశారు.

## అత్తాపూర్ కాలా హనుమన్ మందిరంలో చోరి



**రాజేంద్రనగర్, ఎప్రిల్ 22 (జనం సాక్షి) :** అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కాల హనుమాన్ దేవాలయంలో చోరీ జరిగింది. పోలీసులు, వాచ్మెన్ తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం అర్ధరాత్రి వరకు కాపలా కాసిన వాచ్మెన్ శ్రీనివాస్ అతనికి తెలియకుండా వెనుక మార్గం గుండా వచ్చిన ముగ్గురు దొంగలు హుండి తాళాలు పగలగొట్టి హుండీలో ఉన్న నగదును ఎత్తుకెళ్తుండగా వారిని వెంబడించి పట్టుకొనే ప్రయత్నంలో తప్పించుకు పారిపోయారన్నారు. సోమవారం ఉదయం పూజ కార్యక్రమాల నిమిత్తం దేవాలయానికి చేరుకున్న పూజారులు. హుండీ తెరుచుకుని ఉండడంతో దొంగతనం జరిగిందని గమనించిన పూజారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు వాచ్మెన్ శ్రీనివాస్ తదితరులతో చర్చించి, సీసీ కెమెరాలు, క్లూస్ టీం ద్వారా ఆధారాలను స్వీకరిస్తూ దర్యాప్తు చేస్తున్నారు.

## సివిల్స్ ర్యాంకులు సాధించిన ఓయూ విద్యార్థులను సన్మానించిన వీసీ

**రాజేంద్రనగర్ :** ఇటీవలే విడుదలైన సివిల్ సర్వీసెస్‌ఫలితాల్లో ఉస్మానియా యూనివర్సిటీ నుంచి ర్యాంకులు సాధించిన విద్యార్థులను వీసీ ప్రొఫెసర్ రవీందర్ సోమవారం ఘనంగా సన్మానించారు. సివిల్స్‌లో 82వ ర్యాంకు సాధించిన కౌశిక్, 545వ ర్యాంకు సాధించిన నరేంద్ర, సివిల్ సర్వీసెస్ అకాడమీ డైరెక్టర్ డాక్టర్ కొండ నాగేశ్వర్‌తో కలిసి వీసీతో మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వీసీ ప్రొఫెసర్ రవీందర్ మాట్లాడుతూ.. ఓయూ విద్యార్థులు సివిల్స్‌లో విజయం సాధించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఉత్తమమైన లక్ష్యం కోసం సివిల్స్ సాధించిన వారు తప్పనిసరిగా సామాజిక అభివృద్ధి లో, ప్రత్యేకించి ఉస్మానియా యూనివర్సిటీ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు.